15-9-2006

సమాచారమ్

# కృత్రిమ గ్రుడ్డును అమర్చిన గౌతమీ నేత్రాలయం

## డా.సుబ్రహ్మణ్యంచే ఆక్యు ప్లాస్టీ శస్త్ర చికిత్స నిర్వహణ



(సమాచారమ్ ప్రతినిధి)

రాజమహేంద్రి, సెప్టెంబర్ 14 : కంటిలోని నిరుపయోగమైను గ్రుడ్డును తొలగించి కృత్రిమ గ్రుడ్డును అమర్చే శస్త్ర చికిత్స నేడు కోరుకొండ రోడ్‌లోని గౌతమీ నేత్రాలయంలో జరిగింది. హైదరాబాద్‌కు చెందిన డా. ఎం. సుబ్రహ్మణ్యం నేడు ఆక్యుప్లాస్టీ అండ్ ఆర్బిట్ పేరిట కార్నియాకు సంబంధించిన సమస్యకు పరిష్కారంగా కంటి గ్రుడ్డును తొలగించి కృత్రిమ గ్రుడ్డును అమర్చారు. ఇందులో కన్ను మరియు కంటి చుట్టుపక్కల భాగాలను శస్త్ర చికిత్స ద్వారా సరిచేసి కంటి చూపుతో కంటి నిర్మాణాన్ని కాపాడేందుకు అవకాశం వుంటుందని తెలిపారు.

నేడు ఉదయం నేత్రాలయంలో జరిపిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డా. సుబ్రహ్మణ్యం కేవలం హైదరాబాద్‌కే పరిమితమైన ఇటువంటి శస్త్రచికిత్సల ని[illegible]ష్టసాధ్యమైందని, దీనిలోని విశేషాలను వివరించారు. కనురెప్పలు వాలడం కొంతమందికి పుట్టుకతోను వచ్చే ఈ అవకరం శస్త్ర చికిత్సల ద్వారా వాలిన రెప్పలను సరిచేయవచ్చని తెలిపారు. అలాగే కంటిలో ఉత్పత్తి అయ్యే నీరు చివర వున్న రంధ్రం ద్వారా ముక్కులోకి వస్తుందని, ఈ సందర్భంలో ఇన్ఫెక్షన్ వచ్చేందుకు అవకాశం వుంటుందని, దీనిని శస్త్ర చికిత్స ద్వారానే సరి చేయవచ్చన్నారు. కంటి చర్మానికి క్యాన్సర్ సోకడంతో లోపలకు వ్యాపించకుండా కృత్రిమంగా తయారు చేయబడ్డ కనురెప్పలను మరో శస్త్ర చికిత్సలో చేస్తామన్నారు. కంటి లోపల భాగంలో ఎముకల రక్షణ వలయంలో కంటి కండరాలు, కంటి చుట్టూ వున్న ఎముకలు, కొవ్వు కంటిని కాపాడుతుంటాయని, కంటికి దెబ్బలు తగలడం, థైరాయిడ్ ఉత్పత్తుల్లో మార్పులు రావడం వల్ల కనుగుడ్డు బయటకు వచ్చే అవకాశం వుందని దీనిని కూడా శస్త్ర చికిత్స ద్వారానే మామూలు స్థితికి తీసుకురావచ్చన్నారు. కన్ను తీసి వేయాల్సిన పరిస్థితుల్లో ఆ ప్రదేశం వికృతంగా కనబడకుండా వుండేందుకు నేడు ఆంధ్రభూమి విలేకరి దివాకర్‌కు చేసిన ఆక్యుప్లాస్టీ అండ్ ఆర్బిట్ శస్త్ర చికిత్స ఒకటే మార్గమన్నారు. ఉభయ గోదావరి జిల్లా వాసులకు ఈ సేవలను నేటి శస్త్ర చికిత్స ద్వారా అందుబాటులోకి తెచ్చినట్లు అయిందన్నారు. ప్రతి పది లక్షల జనాభాకు ఆక్యు ప్లాస్టీ అండ్ ఆర్బిట్ నిపుణుడి అవసరం వుంటుందని తెలిపారు. సమావేశంలో నేత్రాలయం వైద్యురాలు డా. మాధవి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ మధు పాల్గొన్నారు.

ఈనాడు తూర్పుగోదావరి 15.9.2006

## కంటికి అరుదైన శస్త్ర చికిత్స

**ఆనందనగర్:** యాన్‌టిరియర్ సిఫ్లోమా అనే కంటి కార్నియాకు చెందిన అరుదైన శస్త్ర చికిత్స గౌతమి నేత్ర వైద్యాలయంలో ఉచితంగా నిర్వహించినట్లు ఆసుపత్రి వైద్యులు డాక్టర్.సుబ్రహ్మణ్యం, డాక్టర్.మాధవి తెలిపారు. గురువారం కోరుకొండ రోడ్డులోని ఆసుపత్రిలో జరిగిన విలేకరుల సమావేశంలో ఈ శస్త్ర చికిత్స గురించి వివరిస్తూ కంటి చుట్టుపక్కల భాగాలను ఈ శస్త్ర చికిత్స ద్వారా సరిచేశామన్నారు. ఉభయగోదావరి జిల్లాలోనే ఈ ఆపరేషన్ అరుదైనదని ఆసుపత్రి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.మధు తెలియజేశారు.